క్లుప్తంగా

సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

మలక్‌పేట: ఫిన్ సంస్థ బధిర విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అక్బర్ బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్ అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఉన్న ఫిన్ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన 'ఇంటర్నేషనల్ డెఫ్ డే' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బధిరుల కోసం ఫిన్ సంస్థ చేస్తున్న కృషి గొప్పదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిన్ అధ్యక్షురాలు వి. జానకి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుర్వేద చికిత్సాలయం ప్రారంభం

చంచల్‌గూడ: సకల రోగాలకు ఆయుర్వేదంలో చికిత్స ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. కుర్మగూడ డివిజన్‌లో వేంకటేశ్వర ఆయుర్వేద చికిత్సాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యుడు చిన్నరాజు, సైదాబాద్ కార్పొరేటర్ అరుణరెడ్డి, మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్, నాయకులు వీరేందర్‌యాదవ్, నిరంజన్, లక్ష్మి, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

బీసీ బంధు ప్రవేశ పెట్టాలని మంత్రికి వినతి

చంచల్‌గూడ: దళిత బంధు తరహాలో బీసీలకు బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి రూ. 10 లక్షల ఆర్థిక సాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జరిమానా, జైలు

మలక్‌పేట: ట్రాఫిక్ పీఎస్ పరిధిలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 26 మంది వాహనదారులను మంగళవారం నాంపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం చంద్రశేఖర్ తెలిపారు. వీరిలో 19 మందికి కోర్టు రూ.2100 జరిమానా విధించగా.. రెండోసారి పట్టుబడిన ఏడుగురిలో ఇద్దరికి రూ. 3300 జరిమానా, 3 రోజులు జైలు శిక్ష, ఐదుగురికి రూ.3300 జరిమానా 4 రోజులు జైలు శిక్ష ఖరారు చేసిందన్నారు. మొత్తం రూ.63 వేలు జరిమానా వసూలైందన్నారు.

మసాజ్ సెంటర్‌లో పట్టుబడిన యువకులకు 3 రోజుల జైలు

మలక్‌పేట: స్పా మసాజ్ సెంటర్‌లో పట్టుబడిన నలుగురు యువకులను మలక్‌పేట పోలీసులు నాంపల్లి 7వ స్పెషల్ కోర్టులో ప్రవేశపెట్టగా, ఒక్కొక్కరికి రూ. 1000 జరిమానాతో పాటు 3 రోజులు జైలు శిక్ష విధించిందని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ తలిపారు. వివరాలు.. సలీంనగర్‌లో స్లిప్పర్ సిటీ సెలూన్ స్పా సెంటర్‌లో క్రాస్ మసాజ్ చేస్తున్నారనే సమాచారంతో సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్, మలక్‌పేట పోలీసులు ఈనెల 23న తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా, కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహ్మద్ అర్బాజ్ ఖాన్(23), ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన జిలేలమూడి వెంకటేష్ (27), రాజస్థాన్, జోధ్‌పూర్‌కు చెందిన బాబులాల్ (25), ఓల్డ్‌మలక్‌పేట వాహెద్‌నగర్‌కు చెందిన మహమ్మద్ నజీముద్దీన్ (21)లను కోర్టులో ప్రవేశపెట్టగా, వీరికి రూ. 1000 జరిమానాతో పాటు 3 రోజులు జైలుశిక్ష విధించిందని ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నాగోలు: గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సెక్రెటరీ శశిధర్ మండపాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం ఎల్బీనగర్ డివిజన్ పరిధిలోని పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన ఎల్బీనగర్ ఏసీపీ జానకి రెడ్డి, సీఐలు అంజిరెడ్డి, శ్రీనివాస్‌లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిమజ్జనం సందర్భంగా పాటించాల్సిన నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



హయత్‌నగర్: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్ నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... హయత్‌నగర్‌లోని శ్రీనివాస హాస్పిటల్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు మృతుడి జేబులో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు నర్సింహా పేరుతో స్లిప్ దొరికింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రభాత్‌నగర్ కాలనీలో... ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు



నాగోలు జైపురి కాలనీ భాగ్య ఎన్‌క్లేవ్ అపార్టుమెంట్‌లో...



సైదాబాద్‌లో శ్రీ విఘ్నరాజాయ గణేశ్ మండలి ఆధ్వర్యంలో...



చైతన్యపురిలోని ప్రభాత్‌నగర్ కాలనీలో శివ పార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు.. లడ్డూ వేలం పాటలు



గణపతి మండపాన్ని సందర్శించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కార్యదర్శి రావినూతల శశిధర్



గడ్డిఅన్నారంలో.. సౌత్‌ఈస్ట్ డీసీపీ రూపేష్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి



అక్బర్‌బాగ్‌లో.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల కృష్ణయాదవ్, బీజేపీ నేత వంజరి వినోద్‌కుమార్



శాలివాహననగర్‌లో.. కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి



వనస్థలిపురంలో.. బీఆర్‌ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి

ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంబరాన్ని అంటుతున్నాయి. బస్తీలు, కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుడికి భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నామ స్మరణతో మండపాల పరిసరాలు మార్మోగుతున్నాయి. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. బ్యాండ్ మేళాలు, యువకులు, చిన్నారుల తీన్మార్ డ్యాన్స్‌ల మధ్య గణేశుడి ప్రతిమలను సరూర్‌నగర్‌లోని మినీ ట్యాంక్ బండ్‌కు తరలించి నిమజ్జనం చేస్తున్నారు. అంతకు ముందు గణేశ్ లడ్డూలకు వేలం పాట నిర్వహించగా, కైవసం చేసుకొనేందుకు స్థానికులు పోటాపోటీగా పాట పాడారు. ఇలా ఉండగా, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు మండపాలను సందర్శించి పార్వతీ పుత్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోటాపోటీగా లడ్డూల వేలం

చంపాపేట: కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూ వేలం మంగళవారం పోటా పోటీగా జరిగింది. ఆలయ మాజీ పాలకమండలి సభ్యులు బసిగూడెం జంగారెడ్డి కుమారుడు శోభనాథరెడ్డి ఒక లక్షా 1116 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.

◆ ఉపాలయాలలోని గణపతి ఆలయ లడ్డూను ఆలయ పాలక మండలి చైర్మన్ నల్లా రఘుమారెడ్డి కుమారుడు సాహిత్‌రెడ్డి రూ.41,116లకు కైవసం చేసుకున్నారు. ఆలయ ఈఓ శ్రీనివాసశర్మ, పాలక మండలి సభ్యులు మధుసాగర్, తిరుమల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిఫెన్స్ కాలనీలో...

కర్మన్‌ఘాట్ డిఫెన్స్ కాలనీలోని గణపతి మండపంలోని లడ్డూను కాలనీవాసి వైవీ రెడ్డి రూ.2 లక్షల 50 వేలకు సొంతం చేసుకున్నారు. లడ్డూను వేలంలో దక్కించుకున్న వైవీ రెడ్డి దంపతులను కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు జైపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, సురేందర్‌రెడ్డి, రాము, బాలాజీ పాల్గొన్నారు.

బియ్యపు గింజలతో గణేశుడు

నాగోలు: గణేశ్ నవరాత్రులు సందర్భంగా ఎల్బీనగర్‌కు చెందిన చిత్రకారుడు, కార్టూనిస్టు నాగార్జునపు రాము వినూత్నంగా బియ్యం గింజ, కందిపప్పులతో గణేశుడి చిత్రాలను రూపొందించారు. కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే ఒక్కో చిత్రాన్ని రూపొందించడం గమనార్హం.



చైతన్యపురిలో... ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ తదితరులు



వికాస్‌నగర్ రాయల్ నివాస్ అపార్టుమెంట్‌లో...



హయత్‌నగర్ వీరన్నగుట్టలో.. బీఆర్‌ఎస్ మన్సూరాబాద్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి



బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పూజలు



బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్‌కేడీనగర్‌లో మధుయాష్కి



మన్సూరాబాద్‌లో... యూత్ కాంగ్రెస్ నేత జక్కిడి శివచరణ్‌రెడ్డి



ధ్యానాంజనేయ ఆలయంలో... పూజలు చేస్తున్న బసిగూడెం జంగారెడ్డి, నల్లా రఘుమారెడ్డి



వైవీ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న వంగ మధుసూదన్‌రెడ్డి



సైదాబాద్‌లో... జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి



బియ్యపు గింజలతో నాగార్జునపు రాము రూపొందించిన గణేశుడు



శంకేశ్వరబజార్‌లో... మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ

శ్రీ నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక



శ్రీ నూతన గౌడ సంఘం కమిటీ సభ్యులు

నాగోలు: శ్రీ నూతన గౌడ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎల్బీనగర్‌లోని రాష్ట్ర శ్రీ సంఘం గౌడ కార్యాలయంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర కోర్ కమిటీ ఆధ్వర్యంలో కొత్త రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా మామిడి రామకృష్ణా గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల రవీందర్ గౌడ్, కోశాధికారి శ్రీమంతుల ప్రగతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి విజయ్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పటేల్ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మోరిగాడి ఉపేందర్ గౌడ్, కట్కూరి శ్రీనివాస్ గౌడ్, తాండ సూర్య నారాయణగౌడ్, ఆరే స్వామి గౌడ్, అధికార ప్రతినిధిలుగా బండమీది కనకరాజు గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీలు నాతి రాజేందర్ గౌడ్, చందర్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు.

సంతానం కలగకపోవడంతో దంపతుల మధ్య గొడవ

భర్త తిట్టాడని భార్య ఆత్మహత్య



ఎల్లమ్మ (ఫైల్)

మలక్‌పేట: సంతానం విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో భర్త తనను తిట్టడంతో మనస్థాపం చెందిన భార్య ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం...మహబుబాబాద్‌కు చెందిన మైలపాక రాజు, కొడంగల్‌కు చెందిన ఎల్లమ్మ(37)ను పదేళ్ల క్రితం రెండోపెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత విడాకులు తీసుకొని రెండో పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం రాజు, ఎల్లమ్మ మూసారంబాగ్ శాలివాహన నగర్‌లోని వాంబే క్వార్టర్స్‌లో ఉంటున్నారు. రాజు పెయింటర్ కాగా, ఎల్లమ్మ కూలీగా పని చేస్తున్నారు. పెళ్లై పదేళ్లైనా సంతానం కలగకపోవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. రాజు ప్రతి రోజూ మద్యం తాగొచ్చి నీకు సంతానం కలుగడం లేదని భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి 11 గంటలకు ఇద్దరి మధ్య గొడవ జరిగింది. రాజు బయటికి వెళ్లిపోగా మనస్థాపం చెందిన ఎల్లమ్మ ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. గమనించిన స్థానికులు మంటలను ఆర్పేశారు. ఆసుపత్రికి తరలించగా 90 శాతం కాలిగాయాలతో చికిత్స పొందుతూ సోమవారం ఎల్లమ్మ మృతి చెందింది. మృతురాలి భర్త రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఆర్టిజన్ ఉద్యోగి మృతి



కృష్ణ (ఫైల్)

హస్తినాపురం: విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతు చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై ఆర్టిజన్ ఉద్యోగి మృతి చెందిన ఘటన వనస్థలిపురం ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా మంచాల మండలం రంగాపురం గ్రామానికి చెందిన వి.కృష్ణ (45) బీఎన్‌రెడ్డి నగర్ సబ్‌స్టేషన్‌లో ఆర్టిజన్ (కాంట్రాక్టు)ఉద్యోగిగా పని చేస్తూ భార్య, పిల్లలతో కలిసి స్థానికంగా నివాసం ఉంటున్నాడు. మంగళవారం రాత్రి బీఎన్‌రెడ్డినగర్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సబ్‌స్టేషన్‌కు ఫిర్యాదు రావడంతో మరమ్మతు చేసేందుకు కృష్ణ వెళ్లాడు. ఎల్‌సీ తీసుకొని స్తంభంపైకి ఎక్కి మరమ్మతు చేస్తుండగా, షాక్‌కు గురై కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని వెంటనే చికిత్స నిమిత్తం పక్కనే ఉన్న మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను చనిపోయాడని ధ్రువీకరించారు.

కుటుంబ సభ్యుల ధర్నా..

విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతంలో రెండు ఫీడర్లు ఉన్నాయని, అయితే, కృష్ణ ఒక్క ఫీడర్‌కు ఎల్‌సీ తీసుకున్నాడని, రెండో ఫీడర్‌కు ఎల్‌సీ తీసుకుండానే అధికారులు నిర్లక్ష్యంగా కృష్ణతో మరమ్మతులు చేయించడంతో షాక్‌కు గురై చనిపోయాడని ఆరోపిస్తూ అతడి కుటుంబసభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉన్నతాధికారులు వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు నమోదు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

ప్రజారోగ్యానికి కేంద్రం పెద్దపీట

మలక్‌పేట: కేంద్రం ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని మూసారంబాగ్ బీజేపీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బ్యాండ్ బస్తీలో మంగళవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆమె ప్రారంభించి.. నమోదు చేసుకున్న వారికి హెల్త్ కార్డులు అందజేశారు. సురేందర్, సదానంద్, దినేష్ పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతను చాటాలి

మలక్‌పేట: ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతను చాటి చెప్పాలని మలక్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వరంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం మూసారంబాగ్‌లో మేరా మిట్టీ- మేరా దేశ్ అమృత్ కలశ్ యాత్ర నిర్వహించారు. సలీంనగర్‌లో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ వారికి ఘనంగా స్వాగతం పలికి మట్టిని అందజేశారు. అజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ ఐక్యత కోసం సేకరిస్తున్న ఈ మట్టిని ఢిల్లీలో నిర్మిస్తున్న అమరవీరుల స్థూపంలో వినియోగిస్తారన్నారు. ఎస్సీసెల్ అధ్యక్షుడు గౌర శశిధర్‌రావు, అభిషేకం, సాగర్, నాగరాజు పాల్గొన్నారు.



చింతలకుంటలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు



ఆర్‌కే పురంలో నివాళులర్పిస్తున్న దేప భాస్కర్ రెడ్డి తదితరులు



కర్మన్‌ఘాట్‌లో ... టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఐలమ్మ నేటి తరానికి ఆదర్శం

వనస్థలిపురం: తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం దొరలను ఎదిరించిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. నేటి తరానికి ఐలమ్మ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్‌గౌడ్, పద్మానాయక్, నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, కమలా సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ కర్మన్‌ఘాట్‌లో రాష్ట్ర రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బీజేపీ జిల్లా (అర్బన్) అధ్యక్షుడు సామ రంగారెడ్డి తదితరులు హాజరై ఐలమ్మ ప్రతిమకు పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు పెద్దపూర బ్రహ్మయ్య, వడ్లాల మడేల్, కంచర్ల నిరంజన్, జగన్, తిరుపతయ్య, రమేష్ పాల్గొన్నారు.

◆ చింతల కుంటలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎల్బీనగర్ కన్వీనర్ సామిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ జిల్లపెల్లి అంజి ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



చింతలకుంటలో... సీపీఐ ఎల్బీనగర్ కన్వీనర్ సామిడి శేఖర్‌రెడ్డి తదితరులు

◆ **చంపాపేట:** తెలంగాణ ఉద్యమకారుడు మొగిలి పువ్వు నారాయణ ఆధ్వర్యంలో చంపాపేట చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. ఉద్యమకారులు రాము, లక్ష్మణ్, బైగళ్ల రాము, తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ రజక సంఘం ఆధ్వర్యంలో...

నాగోలు: నాగోలు చౌరస్తాలోని గాంధీ సెంటర్ వద్ద నాగోల్ రజక సంఘం ఆధ్వర్యంలో బొడ్డుపల్లి మహేందర్ అధ్యక్షతన ఐలమ్మ జయంతి నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్ ఆజాద్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు సతీష్ యాదవ్, తెలంగాణ రజక వృత్తిదారుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్ని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రజక అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి బొడ్డుపల్లి చుక్కయ్య, బొడ్డుపల్లి మధు, బొడ్డుపల్లి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

కొత్తపేటలో..

కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ చౌరస్తాలో తెలంగాణ గాడ్గే రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కొత్తపేట మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. తెలంగాణ గాడ్గే రజక సంఘం నాయకులు గోవింద్ మల్లేష్, లక్ష్మణ్, గణేష్, వెంకటేష్, ఏకాంబరం, పెద్దులు, అంజయ్య, వీరయ్య, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కర్మన్‌ఘాట్‌లో .. నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి



చింతలకుంటలో .. మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ జిల్లపెల్లి అంజి



చంపాపేట చౌరస్తాలో... దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి